క్లుప్తంగా

పది విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు



బలిజిపేట ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

బలిజిపేట: పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. రోజుకు ఒక పేపరు వంతున ఆరు రోజులు ఆరు పరీక్షలు నిర్వహించనున్నారు. ఒక పేపరు 100మార్కులకు ఉంటుంది. మధ్యాహ్నం వేళ పరీక్షలు నిర్వహిస్తున్నారు. బలిజిపేట మండలంలో 212మంది బాలురు, 219మంది బాలికలు ఈ పరీక్షలు రాస్తున్నారు. ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను కార్యోన్ముఖులను చేయడం కోసం ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

బలిజిపేటలో క్రాష్ ప్రోగ్రాం



వెంగళరాయపురంలో బోరు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

బలిజిపేట: మండలంలో క్రాష్ ప్రోగ్రాం చురుగ్గా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో మరమ్మతుల బారిన పడిన బోర్లను అత్యవసర ప్రాతిపదికన బాగు చేయిస్తున్నట్లు ఎంపీడీఓ భానుమూర్తి తెలిపారు. ఇప్పటివరకు 12బోర్లకు మరమ్మతులు పూర్తి చేసినట్లు చెప్పారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా పాడైన బోర్లకు తక్షణమే మరమ్మతులు చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. గ్రామాలలో కార్యదర్శులు ఇచ్చిన సమాచారం మేర బోర్ల మరమ్మతులు నిర్వహిస్తున్నామని, పంచాయితీలకు సిబ్బంది వచ్చేటప్పుడు సర్పంచ్‌లు దగ్గరుండి వారితో పనులు చేయించుకోవాలని సూచించారు.

పక్కాగా ప్రీఫైనల్ పరీక్షలు



రేగులపాడు కేజీబీవీలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

వీరఘట్టం: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు గంగమ్మపేట ఆశ్రమ పాఠశాల, రేగులపాడు కేజీబీవీలో జరుగుతున్న పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను ఎంఈఓ పర్రి కృష్ణమూర్తి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థుల్లో పబ్లిక్ పరీక్షలపై ఉన్న భయాన్ని పోగొట్టి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రిఫైనల్ పరీక్షలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలను పక్కాగా నిర్వహంచాలని సూచించారు. ఏప్రిల్ 3 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఆయా కేంద్రాల్లో 668 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు.

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



పిల్లల బరువు చూస్తున్న సీడీపీఓ విమలారాణి

భామిని: చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కొత్తూరు సీడీపీఓ టి.విమలారాణి అన్నారు. మండలంలోని దిమ్మిడిజోల అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. పిల్లల ఎత్తు, బరువు, హెల్త్ రికార్డులు, పౌష్టికాహార పంపిణీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని, పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని కార్యకర్త సత్యవతికి సూచించారు.

సీతంరాజు సుధాకర్‌ను..

అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



పార్వతీపురంటౌన్:ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు



సీతానగరం: ఓటర్లకు ఓటు నమూనా పత్రం అందజేస్తున్న ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

● ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు గురువారం పురపాలక సంఘం పరిధిలోని 14, 25వ వార్డుల్లో ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత క్రమం ఓటు 1ని ఆయన పేరు ఎదురుగా వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్‌పర్సన్ కె.రుక్మిణి, మున్సిపల్ వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేట్ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అడారువలస, చొక్కాపువాని వలస గ్రామాల్లో పార్వతీపురం ఎంపీపీ మజ్జి శోభారాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరంలో టిడ్కో చైర్మన్ ప్రచారం

సీతానగరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ కోరారు. ఈ



పార్వతీపురంటౌన్: ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మజ్జి శోభారాణి

మేరకు గురువారం ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మరిపివలస బీఎడ్ కాలేజీలో ఓటర్లును కలిసి బ్యాలట్ పేపరులో సీరియల్ నంబర్3లో సీతం రాజు సుధాకర్ పేర ఎదురుగా మొదటి ప్రాధాన్య(1)ఓటును వేయాలని కోరారు. అనంతరం టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌ను పట్టభద్రులైన (బీఎడ్ విద్యార్థులు) ఓటర్లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఎడ్ కాలేజీ కాలేజీ ప్రిన్సిపాల్ అల్లు వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు హేమసుందర్, మండల పకీరునాయుడు, చుక్క లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

బలిజిపేటలో..

బలిజిపేట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా బరిలో ఉన్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని జెడ్పీటీసీ ఎ.రవికు



బలిజిపేట: అంపావల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మార్ కోరారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ బలిజిపేట మండల నాయకుల ఆధ్వర్యంలో అంపావల్లిలో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, పలగర సహకార సంఘం అధ్యక్షుడు జి.పకీరునాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీతానగరం: వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి (1)ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వి నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు జోగింపేట,గుచ్చిమి, కాశీపేట, పణుకుపేట,రంగంపేట, అనంతరాయుడు పేట గ్రామాల్లో ఓటర్లను కలిసి ప్రచారం చేశారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న హౌసింగ్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పెదపాటి రాఘురాం

సీతానగరం: మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని గృహనిర్మాణశాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పెదపాటి రఘురాం కోరారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి.కృష్ణ మహేష్‌రెడ్డి అధ్యక్షతన ఇళ్ల నిర్మాణాలపై గృహనిర్మాణశాఖ అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులతో గురువారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీ రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాల పథకంలో భాగంగా మండలంలో 2,458 మంది లబ్ధిదారులను ఎంపికచేసి ఇళ్లు మంజూరు చేసిందని చెప్పారు. ఇప్పటికి 1264 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, అందులో కొన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారన్నారు. శ్లాబ్ స్థాయిలో ఉన్న ఇళ్లను లబ్ధిదారులతో పూర్తి చేయించి ఉగాది నాటికి ప్రారంభోత్సవం చేయడానికి సిద్ధం చేయాలని సూచించారు. జగనన్న లేఅవుట్లలో స్థలాలు పొందినప్పటికీ ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల పేర్లు రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ ఏఈ జానకీరాం, వర్క్ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాల మంజూరు లక్ష్యం నెరవేర్చాలి



బలిజిపేట కార్యాలయంలో వీఓఏల సమావేశంలో మాట్లాడుతున్న ఏజీఎం

● ఏజీఎం ఉమామహేశ్వరరావు

బలిజిపేట: స్త్రీనిధి రుణాల మంజూరులో ఈ నెలాఖరుకు లక్ష్యం చేరుకోవాలని స్త్రీ నిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బలిజిపేటలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో వీఓఏలు, సీసీలతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బలిజిపేట మండలంలో స్త్రీ నిధి రుణాలు 1,610మందికి రూ.8.05కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికి రూ.1.25కోట్లు మాత్రమే ఇచ్చినట్లు తెలిపారు. మంజూరు చేసిన రుణాల రికవరీ శతశాతం ఉన్నందున లబ్ధిదారులకు తిరిగి రుణాలు ఇవ్వాలని సూచించారు. మండలంలో వైఎస్సార్ క్రాంతి పథానికి సంబంధించిన అంశాలలో అధికారులు, సిబ్బంది మరింతగా పనులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడే విధంగా కార్యోన్ముఖులను చేయాలని సూచించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని పొంది సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏపీఎం జయకుమార్, డీపీఎం ప్రవీణ్ కుమార్, బలిజిపేట ఏపీఎం ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రంగా వంతరాం ఉన్నత పాఠశాల



వంతరాం ఉన్నత పాఠశాల

బలిజిపేట: మండలంలోని వంతరాం గ్రామంలో గల ఉన్నత పాఠశాలను పదవ తరగతి పరీక్షా కేంద్రంగా కేటాయించినట్లు ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేంద్రంలో వంతరాం, నారన్నాయుడువలస, వంతరాం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు మొత్తం 125మంది పరీక్షలు రాయనున్నారన్నారు. గతంలో వంతరాం ఉన్నత పాఠశాల, తెర్లాం, నారన్నాయుడువలస, కేజీబీవీ విద్యార్థులు బలిజిపేటలో పరీక్షలు రాసేవారు. ఇప్పుడు వారికి సమస్యలు లేకుండా వంతరాం ఉన్నత పాఠశాలను కొత్తకేంద్రంగా కేటాయించారు. దీంతో మండల కేంద్రం బలిజిపేట ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలు, వంతరాం ఉన్నత పాఠశాలలో ఒక కేంద్రం కలిపి మూడు కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి



ర్యాలీ చేస్తున్న వామపక్షాలు

పార్వతీపురం: సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పట్టణంలోని సుందరయ్య భవనం నుంచి సీపీఐ, సీపీఎంలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై గురువారం ర్యాలీ, ధర్నా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు ఆర్.వేణు, కె. మన్మథరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేకాలంకరణ



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీ నృసింహస్వామి

సీతానగరం: మండల కేంద్రంలో సువర్ణముఖి నది ఒడ్డున వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన లక్ష్మీనృసింహ స్వామి చామంతిపూలు, నేరేడు పత్రి అలంకరణలో భక్తులకు గురువారం దర్శన మిచ్చారు. కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని, సంతాన సాఫల్యం కలుగుతుందన్న నమ్మకంతో దూర ప్రాంతాలనుంచి భక్తులు ప్రతి గురువారం ఈ ఆలయానికి తరలి వచ్చి పూజల్లో పాల్గొంటారు. ఈ మేరకు ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ . దూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు సమకూర్చిన పూలు, పత్రితో స్వామివారిని అలంకరించామని తెలిపారు. ప్రతి వారం ఉదయం 5 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటలవరకూ స్వామికి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

గాలికుంటు నిరోధక టీకాలు వేయించాలి

సీతానగరం:

మండలంలోని రైతులు, పశువుల కాపరులు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో 15,700 పశువులున్నాయని, మార్చి 1 నుంచి 31 వరకూ ఆర్బీకేల్లోని పశువైద్య కేంద్రాల్లో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ 1000 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. మిగిలిన పశువులకు ఈ నెలాఖరులోగా టీకాలు వేయడం పూర్తి చేస్తామన్నారు.



బలిజిపేట: నూకలవాడలో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్యశాఖ సిబ్బంది

300పశువులకు టీకాలు

బలిజిపేట: మండలంలోని నూకలవాడ గ్రామంలో 300పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి గణేష్ తెలిపారు. పశువులకు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. పశువులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే తమను సంప్రదించాలని సూచించారు. నోటివెంట చొంగకారడం, నాలికపై బొబ్బర్లు, అధిక జ్వరం, మేత తీసుకోకపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, కాలి గిత్తల మధ్య పుళ్లు వంటివి గాలికుంటు వ్యాధి లక్షణాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం



దుశ్శాలువాతో సన్మానిస్తున్న ఎంపీడీఓ దేవకుమార్

మక్కువ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, బ్యాంక్ మహిళా ఉద్యోగులు, వెలుగు వీవోలను అధికారులు సన్మానించారు. ఈ మేరకు స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ఏపీఎం సన్నిబాబు ఆధ్వర్యంలో మహిళదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ అనూష, ఏపీవో ఈశ్వరమ్మ, వీవోల సంఘం అధ్యక్షురాలు రాములమ్మ, ఎస్‌హెచ్‌జీ మండల అధ్యక్షురాలు పార్వతమ్మలను ఎంపీడీవో దేవకుమార్, వెలుగు ఏపీఎం సన్నిబాబులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా




మాట్లాడుతున్న ఎంపీడీఓ అకీబ్ జావేద్

అన్ని రంగాల్లో రాణించడం సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో ఏంఈవో వి.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి సత్కారం

పార్వతీపురం: మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని ఎంపీడీఓ అకీబ్ జావేద్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఎంపీపీ మజ్జి శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌తో పరిపాలన అధికారం కల్పించిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శోభారాణిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ నారాయణ స్వామి

మహిళలకు ఆర్థిక భరోసా

బలిజిపేట: మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం ముందుందని ఏపీఎం ఉమామహేశ్వరరావు అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బలిజిపేటలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఎన్నో విధాలా కృషిచేస్తోందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో జీవనోపాధి పెంపొందించుకోవాలని కోరారు. మహిళలు అన్ని రంగాలలో మగవారికి తీసిపోకుండా ముందుకు సాగుతున్నారని అది వారి పట్టుదలకు నిదర్శనమని ప్రశంసించారు. కార్యక్రమంలో మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

పార్వతీపురం: ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు ముందుండాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో నోబుల్ వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్ఎస్ నాయుడు, ఎంఈఓ జె.నారాయణ స్వామి, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మహిళలను సన్మానించిన ఏపీఎం

సేంద్రియ ఎరువులతో సాగుకు మేలు



ప్రకృతి సాగుపై అవగాహన కల్పిస్తున్న వెలుగు రిసోర్స్ పర్సన్

భామిని: ప్రకృతి వ్యవసాయ విధానంలో వినియోగించే సేంద్రియ ఎరువులతో సాగుకు మేలు జరుగుతుందని వెలుగు రిసోర్స్ పర్సన్ పాలక నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మూలగూడలో గురువారం వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఆదివాసీలకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సేంద్రియ ఎరవుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఘన, ద్రవజీవామృతం, నీమాస్త్రం, పంచపత్ర కషాయం, అగ్నిఅస్త్రంతో చీడపీడలను సమర్థవంతంగా నివారించొచ్చన్నారు. వాటిని ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. వెలుగు ఏసీఓ ఎస్.ఆనందరావు, సీఓ బి.ఫకీరు, మొబిలైజర్ బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.


14న డీవార్మింగ్ డే



మాట్లాడుతున్న పీఓ నవ్య

సీతంపేట: ఈనెల 14న డీవార్మింగ్ డేను పక్కాగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.నవ్య ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఎంపీడీఓలు, సీడీపీఓలు, ఎంఈఓలు, స్కూల్ యాజమాన్యాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1–19 సంవత్సరాల మధ్య వయసు పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండోజల్ మాత్రలు వేయించాలన్నారు. 14వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికి 18న ఇవ్వాలని సూచించారు. వైద్యాధికారులు వారి పీహెచ్‌సీల పరిధిలోని పాఠశాలలతో సమన్వయం చేసుకొని డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. దీనిపై తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ జగన్నాథరావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయపార్వతీ, ఎడ్యుకేషన్ ఓఎస్‌డీ యుగంధర్, ఏఎంఓ పి.కోటిబాబు, సీఎంఓ చిరంజీవులు, జీసీడీఓ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొల్ల సచివాలయం సందర్శన



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ గీతాంజలి

సీతంపేట: మండలంలోని పొల్ల గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ కోసూరు గీతాంజలి గురువారం సందర్శించారు. సిబ్బంది హాజరు, వివిధ శాఖలకు సంబంధించిన రికార్డులు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. మిషన్ అంత్యోదయ సర్వే పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, చెత్త సేకరణ, కంపోస్టు తయారీపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు.

వీడని ఏనుగుల బెడద

గరుగుబిల్లి: గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత వాసులను ఏనుగుల బెడద వీడడం లేదు. పంటలు ధ్వంసం చేస్తుండడంతో రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని లఖనాపురం, పెదబుడ్డిడి తదితర ప్రాంతాల్లో రెండు రోజులుగా ఏనుగుల గుంపు సంచరిస్తోంది. గురువారం గిజబ, వెంకటాపురం ప్రాంతాల్లో గజరాజులు ప్రత్యక్షమయ్యాయి. ఈ ప్రాంతంలో అరటి, మొక్కజొన్న, చెరుకు పంటలు సా గులో ఉండడంతో వాటిని ధ్వంసం చేస్తాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏనుగలను ఇక్కడ నుంచి తరలించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.